సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
గురువారం 27 నవంబర్ 2025 8 పేజీలు
సూర్య 19వ వసంతంలోకి

### పంచాయతీ ఎన్నికల నిర్వహణకు

# పకడ్బంది ఏర్పాట్లు

**- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని**

**- ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు**


**- నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు**

**- మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలి**

**- పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్**

2లో

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**






### మహిళా హత్య కేసును

# 20 గంటలలో ఛేధించిన పోలీసులు

**- సి.సి కెమెరాల ఆధారాలతో లభ్యం , ఒకరి అరెస్ట్....**

**- సిబ్బందినీ అభినంధించిన పోలీస్ కమీషనర్..**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా నవీపేట్ పోలీస్ స్టేషన్పరిధిలో మల్కాపూర్ గ్రామంలో ఈ నెల 24వ తేదీన జరిగిన మహిళ హత్య కేసును నిజామాబాద్ నార్త్ రూరల్ సర్కిల్ పోలీసులు వేగంగా, వివిధ కోణాల్లో పరిశీలించి, విచారించి, నిందితుడిని అరెస్ట్ చేసి కేసును ఛేధించారు.నిందితుడి అరెస్ట్ వివరాలు.. మృతురాలి బంధువు అయినా కుమరం @ పాండవల సాగర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని,కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.నిందితుడు విచారణలో చేసిన అంగీకార వాంగ్మూలం ప్రకారంగృహ నిర్మాణానికి డబ్బులు అవసరం కావడంతో,తన మేనకోడలు ఆకుల అనంత @ సోనీ వద్ద ఉన్న బంగారు ఆభరణాలు దొంగిలించాలనే ఉద్దేశంతో 24వ తేదీన ఆమె ఇంటికి వెళ్లాడు. ఆ సందర్భంలో ఆమె ఒంటరిగా ఉండడంతో,ఆమెను గొంతు నులిమి హత్య చేసి,చెవుల్లో ఉన్న కమ్మలు, మాటీలు, మెడలో ఉన్న బంగారు పుస్తెలు తాడు (మిగతా 2లో)




### ఏరియా ఆసుపత్రి పనులను పరిశీలించిన

# ఎమ్మెల్యే పోచారం

**సూర్య బాన్సువాడ రూరల్**

బాన్సువాడ పట్టణంలో రూ.37.50 కోట్ల వ్యయంతో నిర్మాణం జరుగుతున్న 100 పడకల నూతన ఏరియా ఆసుపత్రి భవన పనులను బుధవారం ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్మాణ పనులను వేగంగా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తిచేసి వీలైనంత త్వరగా ప్రజల సేవలకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ ఆసుపత్రి కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, కాంగ్రెస్ నాయకులు ఎజాస్, యండి దావూద్, నర్సుగౌండ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



### నిబంధనలు పాటించని

# వడ్డీ వ్యాపారులకు జరిమానాలు

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిబంధనలు పాటించని వడ్డీ వ్యాపారులకు జరిమానాలు విధించడం జరిగిందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం తెలిపారు. మనీ లెండర్స్ యాక్టు కేసులను అనుసరిస్తూ నిజామాబాద్ నగరానికి చెందిన ఐదుగురు వడ్డీ వ్యాపారులకు రూ. 25 వేల నుండి రూ. 50 వేల వరకు జరిమానాలు విధించామని వివరించారు. మొదటి తప్పుగా గుర్తించి సాధారణ జరిమానాలు మాత్రమే విధించడం జరిగిందని అన్నారు. వడ్డీ వ్యాపారాలు చేసే వారందరూ తప్పనిసరిగా తగిన అనుమతులు (లైసెన్స్) కలిగి ఉండాలన్నారు. నియమ, నిబంధనలు తు.చ తప్పక పాటించాలని, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారాలు నిర్వహించే వారిపై, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

### నామినేషన్ ప్రక్రియ

# పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లాలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ ప్రక్రియ ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అన్నారు. బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీవో, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల లో భాగంగా రేపటి నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో (మిగతా 2లో)

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**సూర్య, నిజామాబాద్, జిల్లా ప్రతినిధి**

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని సూచించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని బుధవారం జిల్లా కలెక్టర్లు, సీ.పీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి వీ.సీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడ తూ, రాష్ట్ర వ్యాప్తంగా గల గ్రామ పంచాయ తీలకు మూడు విడతలలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని గుర్తు చేశారు. డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు.పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గ్రామాల వారీగా అప్డేట్ చేసిన రిజర్వేషన్లు, ఏ విడతలో పోలింగ్ ఉంటుంది, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ తదితర వివరాలను వెంటనే టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో నమోదు చేయాలని సూచించారు. టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు.నవంబర్ 23న ఖరారు చేసిన తుది ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను అనుసరిస్తూ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెండు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని, పోలింగ్ కేంద్రాలలో వెలుతురు, ఫర్నిచర్, విద్యుత్ సరఫరా, తాగు నీరు, టాయిలెట్స్ వంటి కనీస వసతులు ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని సూచించారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు .నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని, పంచాయతీ ఎన్నికలకు సంబం ధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన నవంబర్ 30న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైన నామి నేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని తెలిపారు. అభ్యర్థుల జాబితాపై అప్పీల్స్ కోసం డిసెంబర్ 01, సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, డిసెంబర్ 2 నాడు అప్పీల్స్ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 03 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని సూచించారు.నామినేషన్ల స్వీకరణ, పరిశీలన,అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా జిల్లా ఎన్నికల అధికారులు పర్యవేక్షణ చేస్తూ, అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లకు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయకూడదంటూ ఆదేశాలు జారీ చేయాలని, ఎన్నికల ప్రచారంకు సంబం ధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు సూచి ంచారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా స్థాయిలో ఎం.సి.ఎం.సి కమిటీ, మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమ యంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపథ్యంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఎం.సి.సి అమలులో నిర్వహించే తనిఖీలలో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలనే వివరాలు ఆ రసీదు లో తెలియజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళా హత్య కేసును 20 గంటలలో ఛేదించిన పోలీసులు

*(మొదటి పేజీ తరువాయి)*

దొంగిలించాడు.అనంతరం మృతదేహాన్ని ఇంటి లోపలి గదిలో దాచివేసి, బంగారంలో కొంత భాగం (కమ్మలు 1.5 గ్రాములు) ముత్తూట్ ఫైనాన్స్,బోధన్ బస్ స్టాండ్ బ్రాంచ్లో తాకట్టు పెట్టి ?12,500/- రుణం పొందాడు.మిగిలిన మాటి, పుస్తెలు తాడు (13.5 గ్రాములు) తన వద్దే ఉంచుకున్నాడు.

సంఘటన వెలుగులోకి రాగానే పారిపోయిన నిందితుని,బుధవారం ఉదయం నిజామాబాద్ బస్ స్టేషన్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు:ఒక బంగారు మాటి (1.5 గ్రా),పుస్తెలు తాడు (13.5గ్రా),%ూాూాూా% వైట్ కలర్ కీప్యాడ్ మొబైల్. బుధవారం నిజామాబాదు ఎ.సి.పి కార్యాలయంలో నిజామాబాదు ఎ.సి.పి రాజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పర్చడం జరిగింది అని తెలిపారు.

**- పరిశోధన, అరెస్ట్ టీమ్...**

ఇట్టి కేసు ఛేదనకు నిజామాబాదు ఎ.సి. పి.రాజా వెంకట్ రెడ్డి నేతృత్వం లో నిజామాబాదు నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస్ అధ్వర్యంలో టీం లుగా ఏర్పడి , కేసును వివిధ కోణాలలో పరిశోధించి ఇట్టి హత్య కేసులో నిందితులు గా ఉన్న కుమర్తం ఏ పాండవల సాగర్ తండ్రి పోశెట్టి ను పట్టుకున్నారు, నిందితులను పట్టుకున్న ఎస్సై లు తిరుపతి, యాదగిరిగౌడ్, , గఫార్ ఏ ఎస్సై, రాజేశ్వర్ క్రైమ్ టీమ్ %డ% నవీపేట్ పిఎస్ సిబ్బంది అందరిని నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్ అభినంది%శీ%చారు.

# నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

*(మొదటి పేజీ తరువాయి)*

రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్ తయారీలో నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ 50 రూపాయల కంటే తక్కువగా ఉండకూడదని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని వినియోగించుకోవాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు.



ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని సూచించారు.

నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది, భద్రతా చర్యలు, ఎన్నికల సామగ్రి, సీసీ కెమెరా పర్యవేక్షణ తదితర అంశాలను ముందుగానే ఖరారు చేసి ఏ అవాంతరం లేకుండా విధులు నిర్వహించాలంటూ కలెక్టర్ సూచించారు. అభ్యర్థుల రద్దీ పెరగకుండా, పారదర్శకంగా నామినేషన్ ప్రక్రియ సాగేందుకు ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలని కూడా ఆయన పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీల ప్రత్యక్ష ఎన్నిక జరిగే పదవులకు పోటీ చేయు అభ్యర్థులు ఖర్చు ఎన్ని కల గరిష్ఠ ఖర్చు పై పరిమితులను, 2011 జనాభా లెక్కల ప్రకారం 5000 అంతకుమించి జనాభా గల గ్రామ పంచాయతీ, సర్పంచ్ పోటీ చేయు అభ్యర్థులు చేయదగిన ఎన్నికల వ్యయం గరిష్ఠ పరిమితి 2,50,000

2011 జనాభా లెక్కల ప్రకారం 5000 కంటే తక్కువ జనాభా గల గ్రామ పంచాయతీ, సర్పంచ్ 1,50,0000

2011 జనాభా లెక్కల ప్రకారం 5000 మరియు అంతకుమించి జనాభా గల గ్రామ పంచాయతీ, వార్డు సభ్యుడు 50,000,

2011 జనాభా లెక్కల ప్రకారం 5,000 కంటే తక్కువ జనాభా గల గ్రామ పంచాయతీ, వార్డు సభ్యుడు 30,000 ఈ సందర్భంగా నామినేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు.

## బాల్కొండ ఉన్నత పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**సూర్య బాల్కొండ**



బాల్కొండ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున 76 వ రాజ్యాంగ దినోత్సవాన్ని మండలవిద్యాశాఖాధికారి బట్టురాజేశ్వర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగం ప్రాధాన్యత.. విద్యార్థుల భాధ్యత అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో ఇంచార్జీప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు,శ్రీనివాస్, మురళీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

**సూర్య రెంజల్ :**

మండలంలోని గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లను నేటి నుంచి స్వీకరించినట్లు మండల అభివృద్ధి అధికారి కమలాకర్ తెలిపారు. మండలంలో నామినేషన్లను స్వీకరించేందుకు ఐదు సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రెంజల్ సెంటర్లో దూపల్లి, అంబేద్కర్ నగర్, రెంజల్, సాటాపూర్ సెంటర్లో బోర్గం, తాడిబిలోలి, మౌలాలి తండా, సాటాపూర్, నీల సెంటర్లో కందకుర్తి పేపర్ మిల్ నీలా, వీరన్న గుట్టలో బాగేపల్లి వీరన్న గుట్ట వీరన్న గుట్ట తండా, కూనేపల్లి సెంటర్లో దండిగుట్ట, కల్యాపూర్, కిషన్ తండా, కళ్యాపూర్ గ్రామాలు వారు సెంటర్లలో నామినేషన్ల ప్రక్రియను కొనసాగించుకోవాలన్నారు. నామినేషన్ల కొరకు ఆర్ఓ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉంటారని ఆయన సూచించారు.

## పర్యావరణ పరిరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించిన సాంస్కృతిక సారధి బృందం.

**సూర్య, నాగిరెడ్డిపేట్**



పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కామారెడ్డి .జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం సభ్యులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిణి ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా తడి చెత్త, పొడి చెత్త సేకరణ, ప్లాస్టిక్ నివారణ, పరిసరాల పరిశుభ్రత, గంజాయి, డ్రగ్స్, మత్తుమందులు, రోడ్డు భద్రత నియమాలు తదితర అంశాలపై ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం మహేందర్, పోశెట్టి, రామచంద్రం, లక్ష్మీనారాయణ, నరేష్, నాగరాజ్, సవిత, శిల్ప, లత, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూర్ పాఠశాలలో నమూనా ఎన్నికలు

**సూర్య వేల్పూర్**



రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేల్పూర్ ఉన్నత పాఠశాలలో నమూనా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది.ఎన్నికలలో మొత్తము 13 మంది వార్డు సభ్యులు, ఒక సర్పంచ్ ,ఉపసర్పంచి ఎన్నుకోవడం జరిగినది పదవ తరగతి విద్యా ర్థులు సర్పంచుగా అభిరామ్, ఉప సర్పంచ్ గా శ్రీనిక గా ఎన్నిక కావడం జరిగినది. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు రాజన్న మరియు ఎన్నికల అధికారులుగా ప్రభాకర్ దేవానందం వ్యవహరించడం జరిగినది, అదేవిధంగా మిగిలిన ఉపాధ్యాయ బృందము కూడా పాల్గొనడం జరిగింది.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**సూర్య బాల్కొండ**



ప్రభుత్వ జూనియర్ కళాశాల బాల్కొండ యందు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ రజియోద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగినది ప్రోగ్రాం ఆఫీసర్ మురళి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధనిక పేద కుల మతం అని తేడా లేకుండా అందరికీ సమాన అవకాశాలను భారత రాజ్యాంగం కల్పించిందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గంగారం అబ్రార్ రెహమాన్ అనుష యశస్విని సంతోష్ నికత్ దామోదర్ పాల్గొన్నారు,క్విజ్ కాంపిటీషన్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు,గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసారు.

# ఎమ్మెల్యే భూపతి రెడ్డి మీద కేసు నమోదు చేయాలి

## - బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి

**సూర్య ఇందూర్**



బీజేపీ జిల్లా బృందం అదనపు డీసీపీ బస్వారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ ఎమ్మెల్యే భూపతి రెడ్డి జిల్లా రాజకీయాలను నేరస్థుల మాదిరిగా నడుపుతున్నారు. కబ్జాలు, మొరం-ఇసుక దందాలు, లంచగొండి వ్యవహారాలు మాత్రమే కాదు ఇప్పుడు బహిరంగంగా గుండాయిజం, రౌడీయిజం కూడా పెంచుతున్నారని ఆరోపించారు. నిన్న పాల్ద గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భూపతి రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తూ "సన్నబియ్యం, ఉచిత కరెంట్ ఇస్తున్నాం" అని చెప్పినప్పుడు అక్కడే ఉన్న యువకులు %-% సన్నబియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది, - కరెంట్ బిల్లు మేమే కడుతున్నాం,అని నిజం చెప్పగానే ఎమ్మెల్యే భూపతి రెడ్డి మండిపడి,ఇక్కడ బీజేపీ నాయకులు ఉన్నారు వారిని తరిమేయండి" అంటూ బహిరంగంగా రెచ్చగొట్టారని తెలిపారు. ఎమ్మెల్యే మాటతో కాంగ్రెస్ గుండాలు అక్కడే యువకులపై దాడికి చేశారాని చెప్పారు."బీజేపీ నాయకుల మీద రౌడీయిజం చేస్తే చూసి ఊరుకునే పరిస్థితి లేదు. భూపతి రెడ్డి గారు హద్దులు దాటుతున్నారు. కబ్జాలు మొరం దందా చేస్తున్న నాయకులను వెంట వేసుకొని దాడులు చేయిస్తున్నారు అన్నారు రూరల్ లో భూపతి రెడ్డి మీద ప్రజల్లో తీవ్ర వ్యతిరేక పెరిగింది అన్నారు అడగడగునా mla ను అడ్డుకుంటే సహనం కోల్పోతున్నారు అన్నారు ఇటువంటి దాడులకు బీజేపీ నాయకులు బయపడరని అన్నారు నీ పద్ధతి మార్చుకోకుంటే రూరల్ నుంచి తరిమె రోజు దగ్గరలోనే ఉందన్నారు జిల్లా పోలీస్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే, పెద్ద ఎత్తున బీజేపీ ధర్నాలు, ఆందోళనలు జరుగుతాయి.అన్నారు అడుగడుగునా భూపతి రెడ్డి ని అడ్డుకుంటాం."అన్నారు యువకులపై దాడికి పాల్పడిన కాంగ్రెస్ రౌడీలపై వెంటనే కేసు నమోదు చేయాలి వారిని రెచ్చగొట్టి దాడులు చేయించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి కాంగ్రెస్ హైకమాండ్‌కు కూడా ఒక విజ్ఞప్తి చేస్తున్న పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ వెంటనే భూపతి రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి. బలహీన వర్గాలపై దాడులు చేస్తూ MLA అహంకారం ప్రదర్శిస్తే ప్రజలు కూడా చూస్తూ ఉండరు" అని అన్నారు.గతం లో TRS నాయకులు కూడా ఇలాగే రౌడీయిజం చేసి చివరకు ప్రజల కోపం ఎలా ఎదుర్కొన్నారు చూసాం. అలాగే ఇప్పుడు కాంగ్రెస్ నాయకులకు కూడా అదే గతి పడుతుంది అన్నారు తమ అహంకారం తగ్గించుకోవాలి" అని దినేష్ పటేల్ కులాచారి హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి, జగన్ రెడ్డి, కార్పొరేటర్ ప్రమోద్,శంకర్, జిల్లా అధికార ప్రతినిధి శంకర్ రెడ్డి,ఆనంద్, ఆమందు విజయ్ కృష్ణ, జిల్లెల శ్రీనివాస్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## ఆర్కే గ్రూప్ ఆఫ్ కాలేజెస్ లో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నవంబర్ 26 భారత 76వ రాజ్యా ంగ దినోత్సవం మరియు న్యాయ దినోత్సవం పురస్కరించుకొని స్థాని క ఆర్కే ఎస్సార్కే, వీఆర్కే కళాశాల లలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహిం చారు. సమావేశాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగం యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డా. నాగరాజు , ఆర్కే గ్రూప్ సీఈవో డా ఎం జైపాల్ రెడ్డి పాల్గొని మాట్లా డుతూ భారతదేశం సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక దేశంగా ఏర్పడి అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ప్రపంచంలోనే పేరుగాం చిందని, ఇది ప్రతి ఒక్కరికి అనేక హక్కులను కల్పిస్తుందని అందుకే మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని ఈ గొప్ప రాజ్యాంగాన్ని మనకు ఇచ్చినందుకు బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ గారిని మనం స్మరించుకొని ప్రశంసించాలని తెలియజెప్పారు. అనంతరం విద్యార్థులు అధ్యాపకులు రాజ్యాంగ ప్రతిజ్ఞను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ గోవర్ధన్ రెడ్డి, నవీన్, దత్తాత్రి,శ్రీనివాస్ రెడ్డి, శంకర్, నరేష్, తిరుపతి రెడ్డి, గంగాధర్ వైస్ ప్రిన్సిపల్స్ బాలు, ప్రభాకర్, బాల్ రెడ్డి, రవి, శ్రీధర్, మల్లేష్, చంద్రకళ, శ్రీవాణి, ఎన్ ఎస్ ఎస్ పివోస్ లింగం, నర్సిరెడ్డి, మురళి, రాజు మరియు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 28న వికలాంగులకు ఆటల పోటీలు

**సూర్య బాన్సువాడ రూరల్**



కామరెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధి స్టేడియంలో ఈనెల 28న ఉదయం 10 గంటలకు వికలాంగులకు ఆటలు పోటీలు నిర్వహించనున్నట్లు వికలాంగుల హక్కుల సమితి జిల్లా అధ్యక్షుడు కుమ్మరి సాయిలు ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాల వికలాంగులు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విజేతలు జిల్లా స్థాయి నుంచి రాష్ట్రా స్థాయి పోటీల్లో పాల్గొంటారని, చెస్, క్యారం, టెన్నికాయిట్, రన్నింగ్, జావలిన్ త్రో తదితర పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఆల్ ఇండియా అంబేద్కర్ యువ జన సంఘం ఆధ్వర్యంలో ఫరీద్ పేట్ లో బుధవారం రోజునభారత రాజ్యాంగ దినోత్సవంను ఘనంగా జరపడం జరిగింది. బడుగు, బలహీన అంటరాని కులాలుగా అసమానతలు కలిగి ఊరికి దూరంగా నెట్టి వేయబడిన కులాలు గుడికి,బడికి దూరంగా ఉంచబడిన ఎలాంటి హక్కులు లేకుండా స్వేచ్ఛ లేకుండా గడిపిన జాతులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రచించిన అతిపెద్ద రాజ్యాంగం ద్వారా అన్ని కులాలకు సమానత్వం,న్యాయం, ధర్మం, సమ ప్రాధాన్యత లభించింది.అలాంటి మహానుభావుడు రచించిన భారత రాజ్యాంగం అమోదించబడిన రోజున మహాపురుషుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది.రాజ్యాంగం ప్రతులను ప్రచురించడం జరిగింది .ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకి బాల్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రోగ్రామ్ కు SC, ST ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకట్,గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ జీడిపల్లి నర్సింహ్మా రెడ్డి,బామ్ సేఫ్ కో కన్వీనర్ బట్ట రాజు, mrps మాజీ రాష్ట్ర కార్యదర్శి బట్ట వెంకట్ రాములు, అన్నం బాలరాజా గౌడ్, తమ్మడి స్వామి,ఆశం దీపక్ గౌడ్, మేకల రాజు,జీడిపల్లి రాం రెడ్డి,రాజిరెడ్డి,మహేష్, చందు,నవీన్ సెక్రెటరీ,గోపాల్ రెడ్డి,బట్ట రాజు,తమ్మడి వెంకట్, కొంగల భూమేష్, బట్ట శంకర్,సర్పంచ్ నాగరాజు,రవీందర్ మొదలగువారు పాల్గొన్నారు.

## లక్కోరా లో పరామర్శ

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం లక్కోర గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు మల్లికార్జున్ బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన విషయం తెలిసిందే .అయితే ఈ కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు కోటపాటి నరసింహనాయుడు, బిజెపి సీనియర్ నాయకులు సీనియర్ న్యాయవాది భూపతి రెడ్డి, వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిన్నతనంలోనే ఎంతో మంచి పేరు సంపాదించి ఆధ్యాత్మికంగాను బిజెపి పార్టీకి ఎనలేని సేవలను చేసి ప్రజల మన్నలను చూరగొన్న మల్లికార్జున్ మరణం చాలా బాధాకరమైన విషయమని ఈ సందర్భంగా అన్నారు. మల్లికార్జున కుటుంబానికి బిజెపి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.



## చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం పక్కన మడివేలు మానయ్య సీతాలమ్మ ఆలయం పక్కన స్వాతంత్ర సమరయోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ, బుధవారం పట్టణ సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యనిర్వాహణాధికారి మహేష్ గౌడ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ తమకు సంబంధించిన స్థలంలో కొందరు అడ్డుపడుతున్నారని, వెంటనే విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ రజక సంఘ సభ్యులు బచ్చాగారి రవి, ఎర్రవాటి దేవయ్య, బసగళ్ల చిన్న సాయిలు, మద్దూరి నర్సింలు, మద్దూరి రవి, బసగళ్ల రాములు రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు

## వరి ధాన్యపు తరలింపులో నిర్లక్ష్యం చేయవద్దు

**సూర్య- బిక్కనూర్**



వరి ధాన్యపు తరలింపులో అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని, మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్ సంబంధిత అధికారులను కోరారు. బుధవారం మండలంలోని కాచాపూర్ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని తరలించడం లేదని, రైతులు ఫిర్యాదు చేయడంతో ఆయన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ కొనుగోలు లో నిర్లక్ష్యం పట్ల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని, స్పందించి వ్యవసాయ అధికారులను కొనుగోలు కేంద్రానికి పంపించడం జరిగిందని త్వరగా ధాన్యపు సంచులను రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రియాంక, రైతులు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**సూర్య ఇందూర్**




నిజామాబాదు నగరం లోని శ్రీ చైతన్య టెకనో స్కూల్ గుపన్ పల్లి బ్రాంచ్ -1 లో బుధువారం సోషల్ వీక్ సెలెబ్రేషన్స్ లో భాగంగా, భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కో - ఆర్డి - నేటర్ మహిపాల్ రెడ్డి Nov 26 దేశ ప్రజలందరికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రతృత్వా లను తెలియ జేస్తూ భారత రాజ్యాంగం ఆమోదించిన రోజు అని మాట్లాడారు మరియు విద్యార్థులు ప్లకార్డు లు పట్టుకొని స్లోగన్లు చెబుతూ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ఉపన్యాసాలు చెప్పారు. అంబెడ్కర్ చిత్రాలు వేశారు. అంతే కాకుండా స్కూల్ యాజమాన్యం SA writing, Elecution నిర్వహించారు. అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ (స్వప్న ), ప్రైమరీ ఇంచార్జ్ ( శ్రీలత ), సవీన మేడం, రాజేష్ సార్, రజిత మేడం, వినీషా మేడం మరియు తదితర ఉపాధ్యాయులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## గురుకుల కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల మరియు పాఠశాలలో బుధవారం జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రఘు విద్యార్థులకు రాజ్యాంగం యొక్క ఆవిశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. అంతకుముందు జాతీయ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సత్యనారాయణ, ఉపాధ్యాయ బృంద సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**సూర్య కమ్మర్‌పల్లి**

మండల అంబెద్కర్ యువజన సంఘం ఆధ్వర్యం లో ఈరోజు కమ్మర్ పల్లి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా.బి. ఆర్.అంబెద్కర్ గారి విగ్రహం వద్ద రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈసందర్భంగా అంబెద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించి భారత రాజ్యాంగ పీఠిక ను చదువు తూ దాన్ని అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేశారు..ఈ సందర్భంగా మండల అంబెద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుంకరి విజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అంటే భారత పౌరలందరికి సాంఘిక,అర్థిక, రాజకీయ,



సమానత్వం. భారత రాజ్యాంగం అంటే వ్యక్తి గౌరవాన్ని, జాతీయ ఐక్యతను సమగ్రతను కాపాడే గోప్ప గ్రంథం.భారత రాజ్యాంగం అంటే స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వాన్ని పెంపోదించే భారత దేశ చిహ్నం. భారత రాజ్యాంగం మన స్వేచ్ఛలకు రక్ష కవచం, మన బాధ్యతలకు దిక్సూచి, దేశ నిర్మాణానికి మార్గదర్శి. రాజ్యాంగ దినోత్సవం ప్రతి భారత పౌరుడికి ప్రజాస్వామ్య విలువలను మరొకసారి గుర్తుచేసే చైతన్య పర్వదినం. మన హక్కులను కాపాడుకునే ముందు, మన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిం చడం మనందరి కర్తవ్యమని తెలియచేసారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య,కమ్మర్ పల్లి మాజీ ఎంపీటీసీ సుధాకర్ అంబెద్కర్ యువజన సంఘం కన్వీనర్ నిమ్మ రాజేంద్ర ప్రసాద్, అంబెద్కర్ యువజన సంఘం క్రియా శీల కార్యవర్గ సభ్యులు గుర్రం నరేష్ సంజయ్, వినయ్,మహేష్ ,కృష్ణా మూర్తి,గంగాధర్ రామాంజనేయులు దీపక్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామం అభివృద్ధి చెందాలంటే విద్యావంతులైన యువతను ఎన్నుకోవాలి

**- బుజ్జముల భాస్కర్**

**సూర్య,బీర్కూర్**



గ్రామం అభివృద్ధి చెందాలంటే విద్యావ ంతులైన యువతను స్థానిక ఎన్నికలలో ఎన్నుకోవాలని యువకుడు భుజ్జముల భాస్కర్ తెలిపారు. ఆయన మాట్లాడు తూ స్థానిక ఎన్నికలలో గ్రామ ప్రజలందరూ మద్యానికి లోను కాకుండా గ్రామం అభివృద్ధి పథంలో నడిపించే విద్యావంతులైన యువతను ఎన్నుకొని, గ్రామాన్ని అన్ని రకాలుగా ముందుకు తీసుకువెళ్లే సరియైన నాయకులను ఎన్నుకున్నచో ఆ గ్రామం అభివృద్ధి చెందుతుందని, కొత్త ఆలోచనలతో ప్రణాళిక బద్ధంగా యువత అభివృద్ధి చేస్తుందని, యువతకు ఒకసారి అవకాశం కల్పించాలని ఆయన అన్నారు. ఎన్నికల టైం లో మాయ మాటలకు లోను కాకుండా సరియైన నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు. స్థానిక సంస్థలలో అవకాశమొచ్చిన ప్రతి ఒక్క విద్యావంతులు ముందుకు వచ్చి ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించాలని, అవకాశం కల్పిస్తే ఎన్నికలలో విజయం సాధించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముం దుకు తీసుకువెళ్తామని ఆయన తెలిపారు. పార్టీలను చూసి కాకుండా వ్యక్తిని చూసి ఓటు వేయాలని ఎన్నికల సమయంలో మాయమాటలకు లోను కాకుండా ఐదు సంవత్సరాలు అభివృద్ధి కుంటు పడకుండా నిర్వహించే అవకాశం మన చేతుల్లోనే ఉందని, ఏ ఒక్కరు అవకాశాన్ని చేజార్చుకో కుండా ఓటుతో సమాధానం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఐదవ వార్షికోత్సవం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రతిష్టిం చబడి ఐదవ సంవత్సరం అయినందున వార్షికోత్సవ కార్యక్రమాలను మున్నూరు కాపు సంఘం వారు నిర్వహించారు. స్వామివారికి మహిళలు మంగళ హారతి తో డప్పు వాయిద్యాల తో గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం నుండి స్వామివారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి మొదటగా గంగా జలాన్ని తీసుకువచ్చి ఉత్సవ విగ్రహాలకు అభిషేక కార్యక్ర మాన్ని నిర్వహించి అనంతరం యజ్ఞ యాగాలు నిర్వహించి స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించి స్వామివారికి కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా లక్ష్మీనరసిం హస్వామి దీక్షలు తీసుకున్న స్వాములు దీక్షలను విరమించి పెద్ద ఎత్తున వార్షికోత్సవ సంబరా లను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించి రాత్రివేళ స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మరియు యూత్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో తమ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలి

**- ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**సూర్య మోపాల్**



స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, ఎన్నికల్లో తమ అభ్యర్థులను ఓటు వేసి గెలిపించి అభివృద్ధి పనులు చేయించికోవాలని ఎమ్మెల్యే భూపతి రెడ్డి పేర్కొన్నారు. వేరే వారికి ఓటు వేసి కాంగ్రెస్ ను పనిచేయమని అడగడానికి ఇబ్బందికరంగా ఉంటుందన్నారు.న్యాలికల్ రెండు పడకల గదుల ఇళ్ల పట్టాలను లబ్దిదారులకు అందజేశారు. 150 మంది పేదలు ఉండగా 30మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం పై కొందరు ప్రశ్నించగా వారిని ఆయన సముదాయిం చారు. ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు, స్థలం లేనివారికి స్థానికంగా ప్రభుత్వం కొనుగోలు చేసిన నాలుగు ఎకరాల భూమిలో పాట్లు ఇవ్వడంతోపాటు ఇందిరమ్మ పథకం కింద రూ 5లక్షల చొప్పున ఇస్తామ న్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని వారు తమను విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. చాలా చోట్ల వీడీసీల్లోని భారాస, భాజపా నాయకులు ఒక్కటై గ్రామాల్లో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో ఏఎంపీ ఛైర్మెన్ ముప్ప గంగారెడ్డి, నాయకులు సాయిరెడ్డి, యాదగిరి, గంగా ప్రసాద్, సతీష్ రావు, విద్యా సాగర్, కిరణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి వేమా భాస్కర్ రెడ్డి

**సూర్య ఇందూర్**



ముషీర్ నగర్ గ్రామంలోని కాం గ్రెస్ సీనియర్ నాయకులు మలా వత్ ముజీరాం అమ్మ ఇటీవల మరణించిది వారి కుటుంబాన్ని డిసిసి ప్రధాన కార్యదర్శిని వేల్మ భాస్కర్ రెడ్డి వచ్చి పరవశించడం జరిగింది.. మీరు మీ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించడం జరిగింది . ఆయన వెంట ఏఎంసీ డైరెక్టర్ సంపత్ రెడ్డి సీనియర్ నాయ కులు జై భాస్కర్, బాల్ సింగ్, నరేందర్, ఉప్పారం బాపురావు జగన్, రమేష్,మోహన్లాల్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన వైయస్సార్ కాలనీవాసులు

**సూర్య, బీర్కూర్**



సమస్యల సుడిగుండంలో వైయ స్సార్ కాలనీ నెలకొందని కాలనీ వాసులు స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. కాలనీ వాసులు మాట్లాడుతూ డ్రైనేజీలు, రోడ్లు లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించు కోవట్లేదని, వర్షాకాలంలో మురుగునీరు ఇండ్లలోకి ప్రవేశించి పాములతో వనవాసం చేస్తున్నామని, బయటికి వెళ్లాలంటేనే నరకప్రా యంలోకి వెళ్లినట్టు ఉంటుందని, దోమలు, పందులతో వచ్చే వ్యాధుల వలన రోగాల బారిన పడుతున్నామని దయచేసి కాలనీలో మౌలిక సదు పాయాలు కల్పించి కాలనీవాసులకు న్యాయం చేయాలని వారు మొర పెట్టుకున్నారు.

## తెలుగు సబ్జెక్టుపై ఉపాధ్యాయులకు శిక్షణ

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల తెలుగు ఉపాధ్యాయు లకు తెలుగు బోధనపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తెలుగు భాషపై విద్యార్థిని విద్యార్థులు పట్టు సాధించేలా బోధన కొనసాగించాలన్నారు.మాతృభాషలో విద్యార్థులు అనర్గ ళంగా చదవగలడం,దోషాలు లేకుండా రాయగలగడం అనే విషయాలపై ఉపాధ్యాయులు ఎక్కువ దృష్టి సారించాలని పేర్కొన్నారు.ఈ సమావేశానికి బిక్కనూర్, బిబిపేట్, దోమకొండ మండలాలకు చెందిన 40 మంది తెలుగు భాషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.గ్రంధాలయాలలో ఉండే తెలుగు భాష పుస్తకాలను వినియోగించుకునేటట్లు చర్యలు తీసుకోవాలని, పుస్తకాల ద్వారా విషయ పరిజ్ఞానం,అవగాహన, విద్యార్థులలో రీడింగ్ అభ్యాసం మెరుగవుతుందని సూచించారు. మాతృభాషలో విద్యార్థులు అనర్గళంగా చదవగలడం,దోషాలు లేకుండా రాయగలగడం అనే విషయాలపై ఉపాధ్యాయులు ఎక్కువ దృష్టి సారించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సి ఆర్ పి సత్యనారాయణ తెలుగు భాషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

**సూర్య కామారెడ్డి,జిల్లా ప్రతినిధి**




రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవ కార్యదర్శి నాగరాణి అన్నారు. బుధవారం తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణంలో రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 11 వ రాజ్యాంగ దినోత్సవాన్ని సెమినార్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవ కార్యదర్శి మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ దార్శనిక దృష్టితో భారత రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. రాజ్యాంగ విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత భావిభారత పౌరులుగా మనందరిపై ఉందని ఆమె తెలిపారు. రాజ్యాంగ అవగాహన కొరకు నిర్వహించిన పోటీ పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేసారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం భారతదేశ రాజ్యాంగం అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ అన్నారు. విద్య ద్వారానే రాజ్యాంగ విలువ పెంపొందుతుందని డాక్టర్ అంజయ్య బందెల విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డా. సల్ల ఇంద్రకరణ్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, కిషన్, ప్రొఫెసర్ కనకయ్య, డా. మోహన్ బాబు, డా. హరిత, డా. లలిత, డా. నాగరాజు, డా. ప్రతిజ్ఞ, డా. నారాయణ, వైశాలి, డా.పోతన, డా. శ్రీను కేతవత్, డా. ఆఫ్రిన్ బేగం, వెంకట్ రెడ్డి, డా మహిపాల్ యాదవ్, డా. సునీల్ కుమార్, శ్రీకాంత్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో రాజ్యాంగ అవతరణ దినోత్సవం

**సూర్య బాన్సువాడ రూరల్**




బోర్లం థమిక పాఠశాలలో రాజ్యాం గ అవతరణ దినోత్సవం (సంవిధా న్ దివాస్) ఘనంగా జరు పుకున్నా రు.ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు గోపి మాట్లాడుతూ మాట్లాడుతూ భారతదేశంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాం గంలో దేశంలోని ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం,ఓటు హక్కు కోసం నిరంతరం కృషి చేశారన్నారు. కార్మికుల కోసం, మహిళల కోసం అనేక చట్టాలు ఉండటం మరియు ప్రజలందరికి హక్కులు కల్పించడం వల్లనే భారతదేశ ఆధునిక పితామహు డుగా పిలుస్తున్నారని, అయన అడుగుజాడల్లో నడవాలని, అయన అందరివాడని అన్నారు. రాజ్యాంగం రాయడానికి బాబాసాహెబ్ అంబేద్కర్కి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది. రాజ్యాంగం నవంబర్ 26న అమల్లోకి వచ్చినందున సంవిదాన్ దివాస్ ను జరుపుకుంటారనీ వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయ్యాల సంతోష్, చైతన్య, సత్యనారాయణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మూడో విడతల్లో సర్పంచ్ ఎన్నికలు

**- స్థానిక ఎన్నికలపై కలెక్టర్, ఎస్పీల సూచన - ఎన్నికల కోడ్ అమలు - సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల నియమావళి పాటించాలి**

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుదవారం గ్రామ పంచాయితీ ఎన్నికలు 2025 సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరం లో మీడియా మిత్రులతో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ , ఎస్పీ మాట్లాడుతూ డిసెంబ ర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. డిసెంబర్ 11వ తేదీన తొలి విడత, డిసెంబర్ 14వ తేదీన రెండో విడత,డిసెంబర్ 17వ తేదీన మూడో విడత ఎన్నికలు నిర్వహణ ఉంటుందన్నారు. మొదటి విడత ఎన్నికల నామినేషన్లు నవంబర్ 27వ తేదీ నుండి రెండవ విడత నామినేషన్లు నవంబర్ 30వ తేదీ నుండి మూడవ విడతకు సంబంధించిన నామినేషన్లు డిసెంబర్ 3వ తేదీ నుండి ప్రారంభమవుతాయని తెలిపారు . పోలింగ్ ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ ఉంటుందన్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే గంట విరామం ఇచ్చి ఓట్ల లెక్కింపు మొదలు అవుతుందని తెలిపారు. లెక్కింపు పూర్తైన వెంటనే వివాదాలు ఏమీ లేకపోతే ఫలితాలు కూడా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని మండలాల సంఖ్య - 25 జిల్లాలోని గ్రామ పంచాయతీల సంఖ్య - 532 (వీటిలో 65 గ్రామ పంచాయతీలో ఎస్టీ జనాభా కలదు) జిల్లాలోని వార్డుల సంఖ్య - 4656జిల్లాలోని పోలింగ్ కేంద్రాల సంఖ్య




- 4670 ఉన్నాయన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల సంఖ్య 637 నామినేషన్ రిసీవింగ్ సెంటర్ల సంఖ్య 174రిటర్నింగ్ అధికారుల స్టేజ్ - I నియమకం - 213 సహాయ రిటర్నింగ్ అధికారుల సంఖ్య స్టేజ్ I నియమకం - 213రిటర్నింగ్ అధికారుల స్టేజ్ - II నియమకం -640 సహాయ రిటర్నింగ్ అధికారుల సంఖ్య స్టేజ్ - II నియమకం -18 ప్రిసైడింగ్ అధికారుల నియామకం - 2869ఇతర పోలింగ్ అధికారులనియామకం -3771 సిబ్బంది అని వివరించారు. జిల్లాలోని ఓటర్ల సంఖ్య స్త్రీలు - 332209, పురుషులు - 307508, ఇతరులు - 13, మొత్తం - 639730 ఉన్నారన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల సంఖ్య 223 సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల సంఖ్య 557 మొత్తం -780గా గుర్తించామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్ట్ ఏర్పాటు 780సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్ల నియామకం - 38 ఫిర్యాదులు వాటి పరిష్కారంపిర్యాదులు పరిష్కరించుటలో భాగంగా జిల్లా స్థాయిలో కమిటీ ఉంటుందన్నారు. అందులో చైర్మన్ గా అడిషనల్ కలెక్టర్ మరో ముగ్గురు అధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు.

పోటీ చేయు అభ్యర్థులు ఎన్నికల ప్రచారములో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకుండా మానిటర్ చేయడం, ఈ విషయములో వచ్చు పిర్యాదులను వెంటనే పరిష్కరించుటకు అధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. అందులో నోడల్ ఆఫీసర్ అడిషనల్ కలెక్టర్ విక్టర్ తో పాటు మరో ముగ్గురు సభ్యులు ఉంటారని వివరించారు. పోటీ చేయు అభ్యర్థుల వ్యయమును మానిటరింగ్ చేయుటకు గాను జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా బి. వెంకటేశ్వర్లు జిల్లా ట్రెజరీ అధికారిని నియమించడం జరిగిందన్నారు. ప్రతి మండలానికి ఒక అబ్జర్వర్ ను నియమించడం జరిగిందన్నారు. ఫ్లైయింగ్ స్క్వార్డు ల ఏర్పాట్లు ఎన్నికల సరళిని పరిశీలించుటకు లిక్కర్ మరియు అక్రమ నగదును సీజ్ చేయుటకు గాను ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వార్డ్ ను నియమించడం జరిగిందని తెలిపారు. అంతర్ జిల్లా సరిహద్దు నందు అక్రమ లిక్కరు, నగదు, ఆయుదాల రవాణా ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టుటకు / నిఘా చేయుటకు 5 టీమ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోటీచేయు అభ్యర్థుల ప్రచార వార్తలను సర్టిఫై చేయుటకు గాను అందుకు అగు వ్యయములను అంచనా చేయుటకు డీపీఆర్వో కామారెడ్డి ఆద్వర్యములో ఇట్టి కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.

## లేబర్ కోడ్లను రద్దు చేయాలి, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి

**- కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్**

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని అలాగే రైతు లకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను అమలు చేయడానికి తీసుకొచ్చిన ఆర్డినెన్స్ లను రద్దు చేయాలని నిరసన కార్యక్ర మం చేయడం జరిగింది . ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ల కిందికి తీసుకొచ్చి దేశంలో ఉన్న కార్మిక రంగాన్ని కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేటందుకు ప్రయత్నిస్తుందని ఈ కోడ్లు కార్మిక వర్గానికి సమ్మెకు కనీస వేతన చట్టం మరియు పనిగంటలు గ్రాటివిటీ ఈపీఎఫ్ పీఎఫ్ వంటి హక్కులను రాకుండా నిర్వీర్యం చేస్తుందని కోడ్ (2019) పారిశ్రామిక సంబంధాల మరియు (2020)కోడ్ సామాజిక భద్రత( 2020 )కోడ్ వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ (2020) లు 2020లో పార్లమెంట్ ఆమోదించిన చట్టాల అమల్లోకి వస్తున్నాయని కేంద్రం ప్రకటించడాన్ని అన్ని కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలొ సిఐటియు నాయకులు ముధం అరుణ్ కుమార్ రైతు సంఘం నాయకులు మోహన్ పటేల్ దశరథ్ స్వామి శీను కృష్ణంరాజు గంగారాం సాగర్ ఈశ్వర్ సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్ష మాలధారణ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని బుధవారం మణికంఠ స్వామి సన్నిధానంలో గురుస్వామి పురోహితులు కరుణాకర్ శర్మ 18 మంది అయ్యప్ప స్వాములకు మాల వేయడం జరిగింది. తదనంతరం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి దీక్షను స్వీకరించారు.

## బడిహీడు పిల్లలపై సమగ్ర సర్వే

**-క్లస్టర్ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ**

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలం లోని రాంపల్లి స్కూల్ తాండాలో విద్యాశాఖ ఉన్నంత అధికారులు ఆదేశాల మేరకు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఆధ్వర్యంలో అవుట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్ సర్వే నిర్వహిస్తున్నట్టు లింగంపేట్ మండలం క్లస్టర్ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ తెలిపారు. బుధవారం రాంపల్లి స్కూల్ తండాలో నిర్వహించిన సర్వేలో నలుగురు విద్యార్థులన గుర్తిం చామన్నారు. మలవత్ స్వాతి,దేగవత్ పండు,పీపావత్ ఆనంద్,దేగవత్ అజేయ్ ల ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించడంతో ఆర్థిక ఇబ్బంది వలన వీరు పాఠశాలకు దూరమైనట్టు కుటుంబ సభ్యులు తెలపడం జరిగింద న్నారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలు అందిస్తున్న సౌకర్యాలు తెలియజేస్తూ విద్యా యొక్క ఆవశ్యకత తెలపడం జరిగిందని పేర్కొన్నారు. వారిని సమీపంలో పాఠశాల,కాలేజీ లలో వారి చదువు కొనసాగించాలని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 6 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వరకు వయస్సుకు తగిన తరగతిలో ఉండాలన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగు లేనివారికి విద్యార్థులకు ప్రభుత్వం హాస్టల్ వసతిని కల్పిస్తుందన్నారు. 15 సంవత్సరాల వయసు నుంచి 19 సంవత్సరాల వయసు మధ్యలో చదివి బడిక మానివేసిన విద్యార్థుల కోసం ఓపెన్ టెన్త్ మరియు ఓపెన్ ఇంటర్ చదువు కోవడానికి కోసం కావలసిన ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సౌకర్యాన్ని బడిమాను చేసిన పిల్లలు వినియోగించుకోవాలని తెలుపడం జరిగిందన్నారు. కుటుంబ సభ్యులు పిల్లలను పనులకు తీసుకెళ్లడం ఇతర పనులు చేయించడం చట్టరీత్యా నేరమవుతుందన్నారు. విద్యార్థులను పని చేయించుకున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## పాలసీదారులకు అందుబాటులో జీవిత బీమా సేవా కేంద్రం

**సూర్య,లింగంపేట్**




ఎల్ఐసి పాలసీదారులకు అందుబాటులో జీవిత బీమా సేవా కేంద్రం ఉపయోగపడుతుందని కామారెడ్డి ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ కృష్ణమోహన్ అన్నారు. ఆయన బుధవారం లింగంపేట్ మండల కేంద్రంలోని జిఎన్ఆర్ గార్డెన్ ఎదురుగా జీవిత బీమా సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలిసిదారులకు ప్రీమియం చెల్లింపు చేసేందుకు జీవిత బీమా సేవ కేంద్రం స్థానిక ఎల్ఐసి ప్రీమియందారులకు సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. పాలసీదారులకు సేవలు అందించడమే లక్ష్యంగా సేవ కేంద్రం ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎల్ఐసి బ్యాంక్ అధికారులు కాసర్ల శంకర్, జయసింహారెడ్డి, ముక్క సకేష్ కుమార్ ఎల్ఐసి ఏజెంట్ రిక్రూట్మెంట్ ఆఫీసర్,కాటిపల్లి శ్రీధర్ ఎల్ఐసి జోనల్ క్లబ్ మెంబెర్,బొడ్డు రాజు కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్ రిక్రూట్మెంట్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## త్రిమూర్తుల ఏకైక స్వరూపమే దత్తాత్రేయుడు

**- ఆధ్యాత్మిక ప్రవచనకర్త శ్రీ రాఘవేంద్ర స్వామీజీ**

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ శివారులో స్థాపించిన గోవిందసాయి దివ్య యోగాశ్రమము, సాయిబాబా దేవాలయము ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం వేల్పూర్ మండలంలోని అమీనాపూర్, అంక్సాపూర్ గ్రామాల్లో సాయి భిక్షాటన చేశారని మీడియా ప్రతినిధి కంకణాల రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గోవిందగిరి స్వామి శిష్యుడు, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త శ్రీ రాఘవేంద్ర స్వామీజీ మాట్లాడుతూ త్రిమూర్తులైన బ్రహ్మ విష్ణు మహేశ్వరుల ఏకైక స్వరూపమే దత్తాత్రేయుడు. దత్త గురువుగా, యోగా ధిపతిగా భావిస్తారు. దత్తాత్రేయుడు మూడు తలలు ఆరు చేతులు కలిగి ఉంటాడు అని ఆయనతో పాటు నాలుగు శునకాలు, గోమాత ఉంటుంది అన్నారు. శంఖం, చక్రం, త్రిశూలం దత్తాత్రేయునితో పాటు ఉంటాయనీ అందుకే గురువు కంటే కూడా ఎక్కువ కృపా స్వభావం కలిగిన దేవుడిగా పూజిస్తారు. ప్రతి సంవత్సరం మార్గశిర మాసంలో శుక్లపక్షంలో వచ్చే పౌర్ణమి నాడు దత్త జయంతిని జరుపుకుంటారని అన్నారు. భిక్షాటనలో ఆలయ కమిటీ సభ్యులు, సాయి భజన కళాకారులు, సాయి సేవకులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని తరలించడంలో లారీల కొరత లేకుండా చూస్తాం

**- జిల్లా సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్ రావు**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



ధాన్యం కొనుగోలు కేంద్రాలనుంచి రైస్ మిల్లులకు ధాన్యం తరలించేందుకు ఎలాంటి లారీల కొరత లేకుండా చూస్తామని జిల్లా సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్ రావు తెలిపారు. ఆయన బుధవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండలంలోని చీనూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఇప్పటివరకు మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసిన వివరాలను ఆయన స్థానిక ఐకేపీ ఏపిఎం రాం నారాయణ గౌడ్ ను అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో 13 కేంద్రాలను ఏర్పాటు చేయగా ఇప్పటివరకు ఈ కేంద్రాల ద్వారా 72 వేల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు ఏపిఎం అధికారికి వివరించారు. ప్రస్తుతం 6 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తయినట్టు, దీంతో ఈ 6 కేంద్రాలను మూసివేసినట్టు ఆయన అధికారికి తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా నిర్వహించాలని,లారీలు వచ్చేవరకు ధాన్యాన్ని తూకం వేసి సిద్ధంగా ఉంచాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్ మెంట్ డీటీ సురేష్, ఏపిఎం రాం నారాయణ గౌడ్, సెంటర్ ఇన్చార్జి రవి, సీసీ దత్తు, వివో ఏ మేనక తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి బీసీ డిక్లరేషన్ హామీ ఏమైందని ప్రశ్నించిన తాహెర్

**- అగ్రవర్ణాల అణచివేతకు చెక్ పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది - బీసీల ఓటు శక్తినే విజయానికి ఆయుధంగా మార్చుకోవాలి**

**- జీవో 46 అమల్లో వైఫల్యం బీసీలకు న్యాయం ఎక్కడ?**

**సూర్య రాజంపేట**

బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ పార్టీ రెండు నాలుకలు మాట్లాడుతోందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు తాహెర్ ఘాటుగా విమర్శించారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం చూపిస్తున్న వైఖరి పూర్తిగా అన్యాయమంటూ మండిపడ్డారు. జిల్లా వారీగా నోటిఫికేషన్లు వెలువడినప్పటికీ, బీసీలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వంలో లేదని తాహెర్ ఆరోపించారు. జీవో నంబర్ 46 ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉండగా, ప్రభుత్వం గెజిట్ విడుదల చేసినా, అమలు విషయంలో ధీమా లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల సందర్భంగా కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ చేస్తానని ఇచ్చిన భారీ హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. బీసీలను ఎప్పటికప్పుడూ ఆశ్వాసాలతో మోసం చేస్తూ వస్తున్న కాంగ్రెస్ పార్టీ అసలు ఉద్దేశ్యమే బీసీలను బలహీనపరచడమేనని ఆరోపించారు. అగ్రవర్ణ కులాల చేతుల్లో బీసీ వర్గాలు



దశాబ్దాలుగా అణిచివేతకు గురయ్యామని, ఇప్పటికైనా బీసీ వర్గాలంతా ఐక్యంగా పోరాడాల్సిన సమయం వచ్చిందని తాహెర్ పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న నాయకత్వంలో బీసీలకు పునరుజ్జీవన పోరాటం ప్రారంభమైందని, ఈ పోరాటాన్ని ప్రతి గ్రామంలో, ప్రతి వాడలో విస్తరించాలని సూచించారు. అగ్రవర్ణాల అణచివేతకు ఇప్పటినుంచే చెక్ పెట్టకపోతే భవిష్యత్తులో బీసీ వర్గాలకు న్యాయం మరింత దూరమైపోతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా టీఆర్పీ ప్రధాన కార్యదర్శి బొక్కల సంతోషి మాట్లాడుతూ, రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు అధిక సంఖ్యలో పోటీ చేసి గెలుపొందాలంటే ప్రతి బీసీ కుటుంబం చైతన్యవంతం కావాలని అన్నారు. బీసీ యువత తమ సామాజిక వర్గ శక్తిని అర్థం చేసుకుని ప్రతి ఇంటిలో అవగాహన కల్పించాలని సూచించారు. బీసీల ఓటు ఒక శక్తి, ఆ శక్తిని సక్రమంగా వినియోగిస్తే రాజకీయాల్లో శాశ్వత మార్పు తథ్యమని తెలిపారు. సర్పంచ్ ఎన్నికలు కేవలం స్థానిక స్వరాజ్య వ్యవస్థకు సంబంధించినవే కాకుండా, బీసీ వర్గాల భవిష్యత్తును నిర్ణయించే కీలక సమయమని బీసీ వర్గాలు విభజనకు లోను కాకుండా ఒకే తాటిపై నిలబడితేనే సర్పంచ్ పదవులు పెద్ద సంఖ్యలో బీసీలకు దక్కుతాయని పేర్కొన్నారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో బీసీల పాత్ర, అభ్యర్థుల ఎంపిక, గ్రామ స్థాయి ప్రచార వ్యూహం, ఓట్ల విభజన నివారణపై విస్తృత చర్చ జరిగింది. బీసీ వర్గాల శక్తిని ఏకం చేస్తేనే సర్పంచ్ స్థానాల్లో బీసీ అభ్యర్థులు అప్రతిహతంగా గెలవగలరన్న అభిప్రాయం సాధారణమైంది. ఈ సమావేశంలో కామారెడ్డి మండల అధ్యక్షుడు సిద్దరాములు, రాజంపేట మండల అధ్యక్షుడు మెత్తల అనిల్ పటేల్, బీబీపేట మండల అధ్యక్షుడు మేడుదుల కాషా గౌడ్, బిక్నూర్ మండల అధ్యక్షుడు సిరిగాదా చంద్రకిరణ్, పాల్వంచ మండల అధ్యక్షులు వివిధ మండల పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ కు ఘనంగా నివాళి

**సూర్య వేల్పూర్**



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాల మహానాడు ఆధ్వర్యంలో వేల్పూర్ మండలంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ క్రాంతి మాట్లాడుతూ రాజ్యాంగం అందించిన హక్కులు, స్వేచ్ఛలు, ప్రజాస్వామ్య విలువలను కాపాడటం ప్రతి భారతీయుని బాధ్యత అని, సమాజం ప్రగతి పథంలో సాగాలంటే అంబేద్కర్ చూపించిన మార్గాన్నే అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షుడు మోహన్ దాసు, వైస్ ప్రెసిడెంట్ క్రాంతి, రవి, బిఆర్ఎస్ నాయకులు రేగుళ్ల రాములు,పాడల గంగాధర్ గౌడ్, కుమ్మరి రాజన్న, సుంకరి రాములు, బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ నోముల నర్సారెడ్డి, ప్రదీప్,చరణ్ , రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "భారత రాజ్యాంగ " దినోత్సవం

**సూర్య కామారెడ్డి టౌన్**



భారత రాజ్యాంగానికి ఎంతో విశిష్టత ఉందని, పరిపాలన అంశాలే కాకుండా స్వేచ్ఛ, సమానత్వం,హక్కులు, సామాజిక,ఆర్థిక భేదాలు,వివక్ష లేకుండా ప్రజలకు దేశంగా కలిపి ఉంచడంలో రాజ్యాంగానిది కీలక పాత్రని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల, కామారెడ్డి లో బుధవారం నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.విజయ్ కుమార్ అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. కిష్టయ్య మాట్లాడుతూ మన భారత రాజ్యాంగాన్ని స్వీకరించిన రోజున మన రాజ్యాంగ నిర్మాతలు ముఖ్యంగా ప్రధాన వాస్తు శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దార్శనిక నాయకత్వంలో న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సోదరభావంతో మన ప్రజాస్వామానికి పునాది వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ పి. విశ్వప్రసాద్, ఆచార్యులు డాక్టర్ దినకర్ చిన్న, హిందీ అధ్యాపకులు డాక్టర్ జి. శ్రీనివాసరావు, సహాయ ఆచార్యులు,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుడినీ సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య కమ్మర్ పల్లి**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తాజాగా ప్రకటించిన జిల్లా కమిటీ అధ్యక్షుల్లో నిజామాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా కాటిపల్లి. నగేష్ రెడ్డి నియమితులయ్యారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియామకమైన కాటిపల్లి నగేష్ రెడ్డి ని మోర్తాడ్ లోని ప్రజానిలయంలో మండల కాంగ్రెస్ నాయకులు కలిసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకెట రవి,మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య,జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆల్గోట్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సిద్ధి శ్రీధర్ గుప్తా

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సిద్దిశ్రీధర్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి దిగంబర్ గుప్త తెలిపారు అధ్యక్ష పదవికి సిద్ది శ్రీధర్ గుప్తా ,ముత్యపు కిరణ్ గుప్త ఇద్దరు నామినేషన్లు వేయగా ముత్యపు కిరణ్ నామినేషన్ విత్ డ్రా చేసుకోవడంతో సిద్ది శ్రీధర్ గుప్తా ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీధర్ గుప్తా ను వైశ్య సంఘం సభ్యులు, జిల్లా అధ్యక్షులు కంచర్ల బాలకిషన్ గుప్తా ,జిల్లా కార్యదర్శి ముత్యపు సుదర్శన్ గుప్తా తదితరులు అభినందనలు తెలిపారు.



## పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యా కేసు నమోదు చేసిన ఎస్సై బొజ్జ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బాలాజీ నగర్ తాండ కు చెందిన. రత్నావత్ తుకారాం (36) అనుమానస్పదంగా మృతి చెందాడని మృతుడి అన్న రత్నావత్ హర్ల తండ్రి ధర్మ వయసు 55 బుధవారం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ చేరుకొని ఫిర్యాదు చేసినట్లు బొజ్జ మహేష్ తెలిపారు, పోలీసుల వివరాల ప్రకారం రత్నావత్ తుకారం 16 సంవత్సరాల క్రితం మీనా అనే మహిళతో వివాహం జరిగింది వారికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారని ఇరువురి కి గత కొంతకా లంగా అనుమానంతో గొడవలు జరుగుతున్నా యని గతంలో పెద్దలతో పంచాయతీ కూడా నిర్వహించినట్లు తెలిపారు ఫిర్యాదుదారు తన తమ్ముడు రత్నవత్ తుకారాం (36) బాలాజీనగర్ తండా నివాసి, 16 ఏళ్ల క్రితం మీనా అనే మహిళను వివాహం చేసుకున్నాడని, వారికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని తెలిపారు. ఇద్దరి మధ్య కొంతకాలంగా సమస్యలు, అనుమానాలు కారణంగా తరచూ గొడవలు జరుగుతున్నాయని, ఈ విషయంపై పూర్వం గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ కూడా జరిగినట్లు పేర్కొన్నారు. తేది25 రాత్రి భోజనం అనంతరం కుటుంబ సభ్యులు నిద్రలోకి వెళ్లగా, 26న తెల్లవారు జామున 3.గంటలకు తుకారాం భార్య మీనా ఫిర్యాదుదారుని ఇంటికి వచ్చి తుకారాం నిద్రలేవడం లేదని తెలిపింది. ఫిర్యాదుదారుడు అక్కడికి వెళ్లి చూడగా తుకారాం అనుమానాస్పద పరిస్థితిలో మృతిచెందినట్లు గుర్తించారు. పుత్రుడి అన్న ప్రశ్నించగా, మృతుడి భార్య మీనా తన భర్త నిరంతరం అనుమానించి వేధిస్తుండటంతో, అతన్ని ఏదో విధంగా తొలగించాలని భావించి, మంగళవారం రాత్రి దిండు తో శ్వాస ఆడనివ్వకుండా చేసి హత్య చేసినట్లు అంగీకరించిందని ఆన్నారు. ఫిర్యాదు మేరకుఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పంపి, నిందితురాలు మీనాను అదుపులోకి తీసుకున్నారు. సంఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.అని ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.

## వరి ధాన్యపు తరలింపులో నిర్లక్ష్యం చేయవద్దు

**సూర్య- బిక్కనూర్**

వరి ధాన్యపు తరలింపులో అధికా రులు నిర్లక్ష్యం చేయవద్దని, మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్ సంబంధిత అధికారులను కోరారు. బుధవారం మండలంలోని కాచాపూర్ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని తరలించడం లేదని, రైతులు ఫిర్యాదు చేయడంతో ఆయన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ కొనుగోలు లో నిర్లక్ష్యం పట్ల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని, స్పందించి వ్యవసాయ అధికారులను కొనుగోలు కేంద్రానికి పంపించడం జరిగిందని త్వరగా ధాన్యపు సంచులను రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందన్నారు.

## జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ ఆధ్వర్యంలోరాజ్యాంగ దినోత్సవం

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షత వహించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూరాజ్యాంగ విలువలు, పౌర హక్కులు, కర్తవ్యాలు, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరిస్తూ రాజ్యాంగ పరిరక్షణ, దేశ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజాసేవలో నిబద్ధతతో ఉండాలని సూచించారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ:సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్నిబీ ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వాతంత్ర్యాన్ని అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వాన్ని చేకూర్చడానికి వారందరిలోవ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రా తృత్వాన్ని పెంపొందించడానికి మన ఈ రాజ్యాంగ పరిషత్ లో 1949, నవంబర్ 26 వ తేదీన ఎంపిక చేసుకొని, శాసనం గా రూపొందించు కున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము.అని అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మదన్ మోహన్, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ రవితేజ, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ప్రతిజ్ఞ చేశారు. జిల్లా పాలనాధికారి టి.వినయ్ కృష్ణారెడ్డి సమక్షంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. 'భారతదేశ ప్రజలమైన మేము దేశ సార్వభౌమ్య, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగా నెలకొల్పుటకు, పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయమును, భావము, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధన – వీటి స్వాతంత్ర్యమును, అంతస్తులోనూ, అవకాశంలోనూ సమానత్వాన్ని చేకూర్చుటకు, అందరిలోనూ వ్యక్తి గౌర వమును, జాతి ఐక్యతను, అఖండతను కాపాడేందుకు అంకిత భావంతో కృషి చేస్తామని' ప్రతిజ్ఞ చేశారు. ప్రతిజ్ఞ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఎమ్మెల్సీ కవిత కామారెడ్డి జిల్లాలో మొట్ట మొదటిసారిగా పర్యట న నిర్వహిస్తున్న సందర్భంగా ఆమె రాకకు జాగృతి కార్యకర్తలు భారీ ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 27 28 రెండు రోజులపాటు కవిత కామారెడ్డి లోని పలు మండలాల్లో పర్యటిస్తున్నట్లు కామారెడ్డి జిల్లా జాగృతి చైర్మన్ ఏ సంపత్ గౌడ్ తెలిపారు. 27న ఉదయం 10:30 గంటలకు నిజాం సాగర్ మండలంలోని నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మంజీరా నదిపై సందర్శించనున్నారు. అనంతరం 11 గంటలకు నిజాం సాగర్ ప్రాజెక్టు సందర్శన మధ్యాహ్నం 12:30 గంటలకు బాన్సువాడలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల సందర్శన మధ్యాహ్నం ఒంటిగంటకు ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట్ మండలంలో ముంపు రైతులతో సమావేశం అనంతరం సాయంత్రం మూడు గంటల 30 నిమిషాలకు లింగంపేటలో గాంధీజీ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు సాయంత్రం నాలుగు గంటలకు చారిత్రక నాగన్న భావి సందర్శన, ఆరు గంటలకు తాడ్వాయి మండలంలోని తెలంగాణ అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహానికి ఘన నివాళులు సాయంత్రం ఏడు గంటలకు రైలు ఢీకొని 90 గొర్రెలు చనిపోయిన సంఘటనలు మరణించిన కాపరి సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. అనంతరం రాత్రి



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బసచేస్తారు. వరుసటి ఉదయం 28వ తేదీ కామారెడ్డి జిల్లా కేంద్రంలో పర్యటించినట్లు వారు తెలిపారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు తరలిరావాలని అంతే కాకుండా జాగృతి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాగృతి కన్వీనర్ చైర్మన్ ఈ సంపత్ గౌడ్ తోపాటు ఆయా మండలాల అధ్యక్షులు జిల్లా కార్యవర్గం రాష్ట్ర కార్యవర్గం తదితరులు భారీ సంఖ్యలో పాల్గొంటారు.

## రాజ్యాంగం భారతీయుల ఆత్మ

**- న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షులు**

**సూర్య ఇందూర్:**



న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం రోజు నగరంలోని రామకృష్ణ విద్యానికేతన్ లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు లిరాజ్యాంగం భారతీయుల ఆత్మ లిరాజ్యాంగాన్ని తెలుసుకుంటే బాధ్యతాయుతమైన పౌరులుగా తయారవుతారు స్వేచ్ఛ, సమానత్వం అందించిన భారత రాజ్యాంగం భారతీయుల ఆత్మ అని ఇందూర్ జిల్లా న్యాయవాద పరిషత్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ చెప్పారు. హక్కులు, విధులతోపాటు బాధ్యతలను, కర్తవ్యాలను కూడా రాజ్యాంగం అందించిందన్నారు శివాజీ నగర్ లోని శ్రీరామకృష్ణ విద్యానికేతన్ హైస్కూల్లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో భారత రాజ్యాంగ పీఠిక చదివింప ప్రతిజ్ఞ చేశారు. కార్యక్ర మంలో న్యాయవాదులు, పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసచార్యులు, ప్రిన్సిపల్ శశిరేఖ, మధుసూదనాచార్యులు, మాధురి విద్యార్థులుపాల్గొన్నారు.

## జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో లింగంపేట్ మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**సూర్య,లింగంపేట్**

జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో లింగంపేట్ మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచడంతో విద్యార్థులకు బుధవారం ఉమ్మడి కరీంనగర్,నిజామబాద్, మెదక్,అదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రశంస పత్రాలు అవార్డులు అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈనెల 24,25 తేదీలలో సదాశివ నగర్ మండలం పద్మాజివాడి ఎక్స్ రోడ్ ప్రాంతంలో ఉన్న స్ప్రింగ్ ఫీల్డ్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు వివిధ అంశాలపై ప్రాజెక్టులో పాల్గొనగా లింగంపేట్ తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.సీనియర్ విభాగంలో వెస్ట్ మేనేజ్మెంట్ కేటగిరిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన 9వ తరగతి విద్యార్థులు కే సందీప్, ఎస్డి అయాన్ లను, గ్రీన్ ఎనర్జీ కేటగిరీలో ద్వితీయ స్థానంలో నిలిచిన 9 వ తరగతి విద్యార్థులు ఎండి రేహన్,ఎం ముఖేష్ లు రాష్ట్ర స్థాయికి ఎంపికైన వీరిని పాఠశాల ప్రిన్సిపల్ వెంకట్ రాములు,గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## విద్యుత్ శాఖ ఎస్ ఈ గా రవీందర్ బాధ్యతలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గతంలో ఫోన్ చేసిన ఎస్ ఈ శ్రవణ్ కుమార్ బదిలీపై మెల్లగా ఆయన స్థానంలో నూతనంగా కామారెడ్డి జిల్లా కేంద్రానికి వచ్చిన రవీందర్ విద్యుత్ శాఖ %ాజు% గా రవీందర్ బాధ్యతలు చేపట్టిన సందర్భంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందించారు. విద్యుత్ శాఖ అత్యవసర శాఖగా పరిగానించి బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఎస్ ఈ రవీందర్ వెంట డి ఈ కళ్యాణ చక్రవర్తి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కల్దుర్కి గ్రామం లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**సూర్య బోధన్**



భారత రాజ్యాంగ దినోత్సవన్ని పురాష్కరించుకుని బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరివెసు సంతోష్ కురుమ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలు కాకముందు బహుజనుల నీడ పడితేనే అంటరానితనంగా భావించేవారని, బహుజనులను విద్యకు, రాజకీయానికి దూరం చేసి బానిసలాగా మార్చారాని అన్నారు. కార్యక్రమంలో బిఎస్పి పార్టీ బోధన్ అసెంబ్లీ ఇంచార్జ్ నీరడి రవి, అసెంబ్లీ అధ్యక్షులు దాడి రమేష్, బిఎస్పి యువ నేత శ్యామ్, బహుజన నేతలు బాగారే బాబు, బాగరే బాబు, ఎన్నోళ్ల అశోక్, ఎన్నోళ్ల గంగారం, బాగరే నగేష్, ఎన్నోళ్ల సాయిలు, బాగరే నాగేం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చిన హస్తం..

**- నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం..**

**-బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్**

**బాల్కొండ సూర్య**



ప్రజాప్రభుత్వం పేదల సొంతింటి కలను హస్తం పార్టీ నెరవేరుస్తుందని తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ,బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. బుధవారం రోజున బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన ఏ రాజు నూతనంగా ఇల్లు పూర్తయినది ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేరుస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృఢ నిశ్చయంతో పేదల కొరకు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో ప్రతి పేదవారికి ఇల్లు మంజూరు చేపిస్తామని అన్నారు.గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల ద్వారా మరింత మంది లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్లో ఘనంగా భారత రాజ్యాంగం దినోత్సవ వేడుకలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం కేంద్రంలో ఎస్సీ హాస్టల్ లో వార్డెన్ ప్రవీణ్ ఆధ్వర్యంలో బుదవారం రోజున 76వ భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి వార్డెన్ ప్రవీణ్ విద్యార్థులు పూలమాల లేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ ప్రవీణ్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవంగా సందర్భంగా ప్రపంచంలో భారత రాజ్యాంగం గొప్పది ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగస్తులు రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని అన్నారు.అలాగే విద్యార్థులతో అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారని అన్నారు..ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు కు మాతృవియోగం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం మోతే గ్రామానికి చెందిన రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు కు మాతృవియోగం కలిగింది. ఆమె బుధవారం కన్నుమూశారు. ఆమె అంత్యక్రియలను మోతే స్వగ్రామంలోని పూర్తి చేశారు. అంత్యక్రియలకు బిజెపి సీనియర్ నాయకులు కోటపాటి నరసింహా నాయుడు, బిజెపి సీనియర్ నాయకులు సీనియర్ న్యాయవాది భూపతిరెడ్డి, తదితరులు హాజరయ్యారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలి.

**- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు విట్టల్ రెడ్డి.**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాలని, లబ్ధిదారులు సకాలంలో నిర్మాణం చేపట్టి అధికారులకు సహకరించాలని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగిరెడ్డి పేట మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారురాలు తలారి స్వప్న నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటిని ఆయన పరిశీలించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఠాగూర్, నాయకులు సాయ గౌడ్, మొన్న వెంకట్, హనుమండ్లు, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## " రంగం " సిద్ధం.!

**- నేటి నుండే నామినేషన్ల స్వీకరణ.**

**సూర్య కామారెడ్డి టౌన్**

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పాలనకు "సర్పంచి " ఎలక్షన్లు జరుగుతున్న సందర్భంలో మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి, మొదటి విడత డిసెంబర్ 11న, రెండో విడత 14న, మూడో విడత 17న, జరగ నున్నాయి. నేటి నుండి మొదట విడత ఎన్నికలకు అభ్యర్థుల నుండి నామినేషన్లను ఎన్నికల అధికారులు స్వీకరించనున్నారు , మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న జరగనుంది. ఓటింగ్ జరిగిన రోజునే ఓట్ల లెక్కింపు ఫలితాలు తెలుపనున్నారు. జరగబోయే ఎన్నికల్లో ఎన్నికల కోడ్ మరియు ల్యాండ్ ఆర్డర్ ఎలక్షన్ ప్రక్రియ చాలా పకడ్బందీగా జరగనున్నదని జిల్లా అధికారులు తెలియజేశారు.

## ఆది మల్లన్న జాతర ఉత్సవాలు ప్రారంభం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో ఆది మల్లన్న జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజైన బుధవారం షిడే కు బంతిపూలతో కూడిన తొట్లేలను కట్టి గ్రామస్తులు తమ కోరిక నెరవేర్చాలని ఆది మల్లన్న ను వేడుకున్నారు. షిడే ను ముస్తాబు చేసి ఊరేగింపుగా సంత మల్లన్న గుట్ట పైకి తీసుకువెళ్లారు. గురువారం రోజున షిడేను గుట్ట చుట్టూ 5 సార్లు తిప్పి తమ మొక్కులను చెల్లించుకుంటారు. ఇట్టి కార్యక్రమాలు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి.

## నాగిరెడ్డిపేటలో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ

**సూర్య, నాగిరెడ్డిపేట్**

భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించు%ు%కొని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లలిత కుమారి పంచాయతీ కార్యదర్శులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మన భారతదేశానిదేనన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ప్రవీణ్ కుమార్, ఉపాధి హామీ ఏపీలో సాయిలు, పంచాయతీ కార్యదర్శులు, సంతోష్ కుమార్, సరేందర్, నరేష్, అజిముద్దీన్, వనజ,%జ%తదితరులు పాల్గొన్నారు.



# నిలిచిన వెల్లుట్లపేట -గండివేట్ రోడ్డు పనులు..!

## - ఎమ్మెల్యే చొరవతో మళ్లీ ప్రారంభమయ్యాయి.- అర్ అండ్ బిడి ఈ నారాయణ...!

**సూర్య ఎల్లారెడ్డి**

శనివారం వెల్లుట్లపేట%–%గండివేట్ అడవి ప్రాంతంలోని 4 కి.మీ బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన రెండు రోజుల కే అటవీ శాఖ అధికారులు రోడ్డు పనులు ఆపివేయడంతో రోడ్డు పనులు నడిచినట్టే నడిచి ఆగిపోవడంతో రోడ్డుకు సంబంధించిన రోడ్డు భవన శాఖ అధికారి డి ఈ నారాయణ, ఎమ్మెల్యే మదన్ మోహన్ కు తెలియజేయడంతో వెంటనే ఎమ్మెల్యే మదన్ మోహన్ మంగళవారం ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి రోడ్డు పనులను మళ్లీ వేగంగా జరిగేటట్టు పురమాయించారు దాంతో కాంట్రాక్టర్ టి , వెంకట్ రెడ్డి , ఫ్లోక్ లైన్ తో బుధవారం నుండి రోడ్డు పనులు వేగంగా ప్రారంభించారు ఈ సందర్భంగా రోడ్డు భవన శాఖ అధికారి నారాయణ బుధవారం సాయంత్రం సూర్య మేజర్ న్యూస్ తో చరవాణిలో రోడ్డు పనుల విషయంపై మాట్లాడారు ఆయన మాట్లాడుతూ వెల్లుట్ల పేట నుండి గండిపేట్ వరకు నాలుగు కిలోమీటర్ల రోడ్డు ఒక కోటి 49 లక్షల రూపాయలతో నిర్మిస్తున్నట్లు, రోడ్డు పనులు నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్కు సూచించినట్లు తెలిపారు ఎన్నో ఏళ్లుగా అనుమతుల సమస్యతో నిలిచిపోయిన ఈ రోడ్డు పని, 2023లో అటవీ శాఖ అధికారుల అనుమతితో రోడ్డు పనులు శనివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా పనులను ప్రారంభించారు అనంతరం అటవీ శాఖ అధికారులు రోడ్డు పనులు నిలిపివేయడంతో కాంట్రాక్టర్ రోడ్డు భవన శాఖ అధికారి నారాయణ కు తెలియజేయడంతో ఆయన ఎమ్మెల్యే మదన్మోహన్ తో మాట్లాడారు దాంతో ఎమ్మెల్యే మదన్మోహన్ అటవీశాఖ అధికారులతో మాట్లాడి అటవీ శాఖ అనుమతి పత్రాలు చూపించడంతో పనులను తిరిగి బుధవారం ప్రారంభించారు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ప్రత్యేక చొరవతోబుధవారం నుండి పనులు ముందుకు సాగుతున్నాయి అని అన్నారు,ఏళ్ల తరబడి ఉన్న సమస్యకు పరిష్కారం లభించడంతో గ్రామాల్లో సందడి నెలకొంది.



అడవి ప్రాంతంలో రహదారి పనులు చేయడానికి అనుమతులు సాధించడం ఎంత క్లిష్టమో తెలిసిన ప్రజలు, ఈ విజయాన్ని స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ పట్టుదలకు నిదర్శనంగా అభివర్ణిస్తున్నారు. ఈ సందర్భంగా పనుల ప్రారంభాన్ని పర్యవేక్షించేందుకు ఆర్ అండ్ బీ డీఈ నారాయణ. రోడ్డు పూర్తయిన వెంటనే సమీపంలోని 4 నుండి 5 గ్రామాల మధ్య రాకపోకలు గణనీయంగా మెరుగై, పలు అభివృద్ధి అవకాశాలకు మార్గం సుగమమవుతుందని వారు పేర్కొన్నారు. రోడ్డు పనులు పునఃప్రారంభం అవ్వడంతో వెల్లుట్లపేట్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూన్నారు. గ్రామాల అభివృద్ధికి కొత్త దిక్సూచీ మొదలైంది. ఇది పూర్తయితే రవాణా సౌకర్యాలు పెరగటం మాత్రమే కాదు, విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు కూడా నూతన ద్వారాలు తెరుచుకుంటాయి అని గ్రామస్తులు అంటున్నారు.

## వీరునిగా బతికిన వి. ఎల్. నరసింహా రెడ్డి

### - ముగిసిన ఒక శకం..!

**సూర్య కామారెడ్డి టౌన్**



చైతన్యవంతమైన కామారెడ్డి పౌర సమాజంలో ఒక శకం ముగిసింది. సీనియర్ న్యాయవాది, కమ్యూనిస్టు యోధుడు, కార్మిక, కర్షక మిత్రుడు, తెలంగాణ ఉద్యమకారుడు, కామారెడ్డి డిగ్రీ కళాశాల ఆస్తులు ప్రభుత్వ పరం కావాలని ఆమరణ దీక్ష చేసిన త్యాగశీలి వి. ఎల్. నరసింహా రెడ్డి గారు మొన్న రాత్రి ఈ లోకాన్ని విడిచి వెళ్ళిపోయారు.వృత్తి పరంగా న్యాయవాది అయినా నరసింహా రెడ్డి గారు నిత్యం ప్రజా సంబంధమైన అంశాలు అధ్యయనం చేసేవారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలంలో ప్రాణత్యాగం చేసిన కామారెడ్డి వీరుడు ఫణిహారం రంగాచారి త్యాగాన్ని బయటి ప్రపంచానికి తెలియజెప్పడంలో ఆయనదే ముఖ్య పాత్ర. ఆయన కృషి వల్లనే కామారెడ్డి మున్సిపాలిటీ ఎదురుగా రంగాచార్య విగ్రహ ప్రతిష్ట జరిగింది. అలాగే పట్టణంలో ఒక కాలనీకి ఆయన పేరు పెట్టేలా పాటు పడ్డారు.పేదలు, పీడితులు ఎంతోమందికి నరసింహా రెడ్డి గారు ఉచిత న్యాయ సహాయం చేశారు. వారికి బతుకు మీద భరోసా కల్పించారు.కామారెడ్డి కేంద్రంగా జరిగిన తెలంగాణ ఉద్యమ కార్యాచరణలో ఆయనది క్రియాశీల పాత్ర. విద్యార్థి, ప్రజా సంఘాలను ఉద్యమంలో భాగస్వాములను చేయడంలో సాటిలేని కృషి చేశారు. అలాగే కామరెడ్డి కళాశాల ఆస్తుల పరిరక్షణ కోసం జరిగిన సుదీర్ఘ పోరాటంలో కూడా విరోచిత పాత్ర పోషించారు. చివరికి 2015 లో చింతల బాలరాజ్ గౌడ్, జి. జగన్నాథం గార్లతో కలిసి కామారెడ్డి ఆర్డీవో కార్యాలయం ముందు మూడు రోజులు ఆమరణ దీక్ష చేశారు. వారి దీక్షల ఫలితంగానే కామారెడ్డి కాలేజ్ ఎడ్యుకేషన్ సొసైటీ వారు కళాశాల యావదాస్తులను ప్రభుత్వానికి అప్పగిస్తూ తీర్మానం చేసారు. ఆ తర్వాతనే కళాశాల భూముల రిజిస్ట్రేషన్, కళాశాల అభివృద్ధి జరిగాయి.ఆయన మరణం సామాజిక చింతనా పరులకు, కామారెడ్డి పౌర సమాజానికి పూడ్చలేనిది, మరువలేనిది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు ఖాసిఫ్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని మెంగారం గల్లీకి చెందిన చాకలి నమిల్ల రాజు బుధవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు ఖాసిఫ్ మొహీనుద్దీన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతుని భార్య సుజాతకు ఆర్థికసహాయం అందజేశారు. కుటుంబానికి ఏ పని ఉన్న అండగా నేనుంటారని భరోసా ఇచ్చారు.ఆయన వెంట దాసరి సాయిలు ముదిరాజ్,మధు,నర్సింలు,లక్ష్మణ్,ఫైయాజ్ గ్రామస్తులున్నారు.



## ముఖ్యమంత్రిని కలిసిన డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**సూర్య నిజాంసాగర్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కామారెడ్డి జిల్లా నూతన డిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన ఏలే మల్లికార్జున్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు లు బుధవారం కలిశారు.కామారెడ్డి జిల్లా నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ఏలే మల్లికార్జున్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తో కలిసి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సన్మానించినట్లు కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్ తెలిపారు. తన పై ఎంతో నమ్మకంతో తనకు కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు,లు డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ను అభినందించారు.కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి నాయకుల్ని అందరిని కలుపుకొని పోవాలని, ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని, పార్టీని బూత్ స్థాయి నుంచి బల పర్చేందుకు కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా కార్యాచరణ తయారు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు అన్నారు.

## మంత్రి దామోదర రాజ నరసింహ ను కలిసిన ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్,ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ నాయకులు ఎన్నారై భుజంగారి భాస్కర్ రెడ్డి లు బుధవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎంపికైన ఏలే మల్లికార్జున్ ను మంత్రి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పార్టీలో నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కలుపుకొని పోవాలని సూచించారు.

## బ్యాంకు అధికారులతో కర్షక మిత్ర లోన్ల పై చర్చించిన కార్యదర్శి

**సూర్య ఎల్లారెడ్డి**



బుధవారం ఎన్ డి సి సి బ్యాంకు పిఏసిఎస్ ఎల్లారెడ్డి పరిధిలోని గల కొనుగోలు కేంద్రం ఐన బిక్కనూర్ సెంటర్ ను బుధ వారం కార్యదర్శి విశ్వనాథం , పరిశీలించారు కాంటా చేసిన బస్తాలు రెండు రోజుల నుంచి ఉండటం తో రైతులకు సకాలంలో లారీలు రాకపోవడం వలన ఇబ్బంది కలుగుతుందని పై అధికారులతో మాట్లాడి రైతుల కాంట అయినా బస్తాలను బుధవారం సాయంత్రం లారీలను తెప్పించి లోడ్ చేసి రైస్ మిల్కు వద్దుపంపించే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు రైతులతో ఇంకా లారీలు వచ్చే ప్రయత్నం లో ఉన్నామని చెప్పారు అలాగే సెంటర్ యొక్క ఇన్చార్జిలకు ఎప్పటికప్పుడు లారీలను తెప్పించుకొని వడ్లను 17 శాతం మించకుండా తొందరగా పంపించగలరని సూచించారు బుధవారం ఎన్ డి సి సి బ్యాంక్ వారి ఆదేశానుసారం లక్ష్మాపూర్ గ్రామంలో కర్షక మిత్ర లోన్ గురించి వ్యవసాయ కు సంబంధించిన లోన్ల గురించి చర్చించి ఆఫీసర్లు మాట్లాడినారు ఈ కార్యక్రమం లో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ కార్యదర్శి విశ్వనాథం సిబ్బంది మల్లేష్ రైతులు పాల్గొన్నారు

## రాజంపేట మండలంలో నామినేషన్ కేంద్రాలు సిద్ధం ఎంపీడీవో..

### - గ్రామ పంచాయతీ నామినేషన్‌లకు రాజంపేటలో ఆరు కేంద్రాలు ఏర్పాటు

**సూర్య రాజంపేట**



సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాజంపేట మండలంలోని నామినేషన్ స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో బాలకృష్ణ తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన, సర్పంచ్ పదవులకు అలాగే గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ కోసం మండలవ్యాప్తంగా మొత్తం ఆరు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు.ప్రతి కేంద్రంలో నామినేషన్లు స్వీకరించే బాధ్యత గల అధికారులను నియమి ంచామని, వారు ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి అభ్యర్థి సమర్పించే పత్రాలను పరిశీలిస్తారని తెలిపారు. నామినేషన్ కేంద్రాల్లో తగిన సిబ్బంది, సీసీ కెమెరాలు, భద్రతా ఏర్పాట్లను ఇప్పటికే సిద్ధం చేశామని ఎంపీడీవో చెప్పారు. అభ్యర్థులు నిర్ణీత సమయాల్లోనే నామినేషన్లు సమర్పించాలని, అవసరమైన పత్రాలు సహా అఫిడవిట్ మరియు బ్యాంకు ఖాతా వివరాలను తప్పనిసరిగా జతచేయాలని సూచించారు.

## తాండూర్‌లో అయ్యప్ప మాలధారణ సైకిల్ యాత్రను ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి.

**సూర్య, నాగిరెడ్డి పేట్**

నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ గ్రామంలోని శ్రీ త్రిలింగేశ్వర ఆలయం ఆవరణలో బుధవారం అయ్యప్పస్వామి మాలధారణ చేసిన మాలదారుల సైకిల్ యాత్రను మండల మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, అలాంటి కార్యక్రమాలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని ఆయన చెప్పారు.అయ్యప్పస్వామి దీక్షలు 41 రోజుల పాటు కఠినమైన నియమ నిష్టలతో నిర్వర్తించబడతాయని, భక్తభావంతో జరిగే ఈ దీక్షలు ఆనందం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగిస్తాయని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం స్వామి దీక్షా పరులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దత్తు, తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, నాయకులు దయాకర్ రెడ్డి, రవి గౌడ్, వంశీ గౌడ్ తో పాటు గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

